క్లుప్తంగా

ఎంబీబీఎస్ సీటు పొందిన విద్యార్థినికి సన్మానం



పర్వతగిరి: మండల కేంద్రానికి చెందిన మునిగె చేరాలు కూతురు మీనాక్షి ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా మీనాక్షిని ఆదివారం మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు శాలువాతో సన్మానించి అభినందించారు. మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, సంపత్, ఎం.మాధవరావు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, భిక్షపతి, యాకాంతం, రమేష్, వెంకటేశ్వర్లు, దేవేందర్, తిరుపతి, కుమారస్వామి, పాల్గొన్నారు.

నూతన ఉద్యోగులకు..



ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన శృతి, రాధ, మాధవి, కిరణ్, విజయ్, మురళీ, రాఘవేంద్ర ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. దీంతో ఉద్యోగం సాధించిన వారిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. గ్రామం నుంచి 75 మంది ఉద్యోగస్తులు వివిధ ఉద్యోగాల్లో విధులు నిర్వహించడం సంతోషకరమని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి రవీందర్‌రావు, శ్రీనివాస్, సారంగపాణి, జాడి అచ్యుతం, యాకన్న, ప్రవీణ్, సంజీవ, రాజేందర్, నర్సయ్య, మురళీ, సారయ్య, అనిల్, రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

7న జాతీయ సెమినార్



గీసుకొండ: మండలంలోని మచ్చాపూర్ ఓంకార్ స్తూపం వద్ద ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ సెమినార్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో ఈ నెల 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-మతోన్మాద ఫాసిస్టు, కార్పొరేట్ శక్తుల ప్రమాదం, వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం' అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు గోనె కుమారస్వామి, సంధ్య, మల్లికార్జున్‌రావు, బుచ్చయ్య, సురేశ్, రాజు, పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



ఖానాపురం: విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో ఆదివారం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 తర్వాత డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన కారణంగా చాలా గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. చార్జీల పెంపుతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం సులభతరమవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు కుమార్, సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసులకు సెల్‌ఫోన్ అప్పగింత



ఖానాపురం: రోడ్డుపై దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీసులకు అప్పగించిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. అశోక్‌నగర్‌కు చెందిన వెంకటనారాయణ పనుల నిమిత్తం మహబూబాబాద్ వైపు వెళ్లి వస్తుండగా ఐనపల్లిలో రోడ్డుపై సెల్‌ఫోన్ పడి ఉండటాన్ని గమనించి స్వాధీనం చేసుకున్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి కానిస్టేబుల్ సీతారామరాజుకు అప్పగించారు. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పునాదులకే పరిమితం

- రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న పల్లె దవాఖానల నిర్మాణాలు
- మారుతున్న పేర్లు.. మెరుగుపడని ప్రమాణాలు
- అరకొర వసతులు.. అద్దె భవనాల్లో అవస్థలు



లోహితలో పునాదులకే పరిమితమైన పల్లె దవాఖాన

సంగెం : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య ఉప కేంద్రాలను 2018లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు(పల్లె దవాఖానలు)గా ఏర్పాటు చేసింది. మండలంలోని వెంకటాపూర్ గవిచర్ల, కాపులకనిపర్తి, మొండ్రాయి, చింతలపల్లి, ఎల్గూర్ రంగంపేట, లోహిత, సంగెం, తీగరాజుపల్లి 9 గ్రామాల్లో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసింది. ఇందులో లోహిత, ఎల్గూర్‌రంగంపేట, తీగరాజుపల్లి, కాపులకనిపర్తి, మొండ్రాయి, గవిచర్లకు వైద్యులను నియమించింది.

అరకొర వసతులు.. భవనాల కొరత

మొదట ఆరోగ్య ఉప కేంద్రాలుగా ఉన్న వాటిని హెల్త్ వెల్‌సెస్ సెంటర్లుగా, పల్లె దవాఖానలుగా, ప్రస్తుతం ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌గా పేర్లు మారాయి. కానీ వాటిలో మౌలిక వసతుల కల్పనలో మాత్రం మార్పు రాలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గవిచర్లలో గతంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవనం కేటాయించగా నిర్మాణదశలో ఉంది. కాపులకనిపర్తిలో పాత జీపీ భవనాన్ని పల్లె దవాఖానకు కేటాయించారు. మొండ్రాయిలో గతంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి మరమ్మతులు చేయించి సిద్ధం చేశారు కానీ అప్పగించలేదు. చింతలపల్లిలో పనులు ప్రారంభించలేదు. తీగరాజుపల్లిలో స్లాబ్‌కే పరిమితమైంది. లోహితలో పునాదులకే పరిమితమైంది. ఎల్గూర్ రంగంపేటలో భూమి లేదు. సంగెంలో భూమి కేటాయించకపోవడంతో నిర్మాణ పనులు ప్రారంభించలేదు. నిర్మాణం పూర్తయిన చోట ఫర్నిచర్, వాటర్ సౌకర్యం, కరెంట్ కనెక్షన్, ఇంటర్‌నెట్ సౌకర్యం అవసరం ఉంది. ఈ దవాఖానల్లో 92 రకాల మందులు అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య గ్రామాల్లోని నిరుపేదలకు వైద్యం అందిస్తున్నారు. సరైన ఫర్నిచర్ లేకపోవడంతో పల్లెదవాఖానాల వైపు ప్రజలు వెళ్లడానికి ఆసక్తి చూపించకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదనే ఆరోపణలున్నాయి.

పట్టించుకోని అధికారులు....

ఒక్కో పల్లెదవాఖాన నిర్మాణానికి రూ.20 లక్షలు వెచ్చించినప్పటికీ కాంట్రాక్టులు దక్కించుకున్న వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రెండున్నరేళ్ల అవుతున్నా. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. అధికారులు స్పందించి నిర్మాణాలు పూర్తి చేయించి ప్రజలకు సరైన వైద్యం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



తీగరాజుపల్లిలో స్లాబ్‌కే పరిమితమైన దవాఖాన



మొండ్రాయిలో అద్దె భవనంలో నడుస్తున్న పల్లె దవాఖాన

అద్దె భవనాల్లో సమస్యలున్నవి

అద్దె భవనాల్లో సిబ్బందికి సమస్యలున్నవి. సరైన గాలి వెలుతురు, వాష్ రూంలు, నీటి వసతి లేవు. దీంతో సిబ్బంది సమయపాలన పాటించలేక పోతున్నారు. భవనాలు త్వరగా పూర్తి చేసి అప్పగిస్తే ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించడానికి వీలవుతుంది.

– డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి

కాంటాలు త్వరగా నిర్వహించాలి



మాట్లాడుతున్న అఖిల భారత విప్లవ రైతు సంఘం నాయకులు

రాయపర్తి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు వారం క్రితం ప్రారంభించినప్పటికీ నేటి వరకు కాంటాలు కావడం లేదని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహా ఆరోపించారు. ఆదివారం రాయపర్తి మండలంలోని గట్టికల్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అఖిల భారత విప్లవ సంఘం రాష్ట్ర కమిటీ బృందం కొనుగోలుకేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొగ్గర్ల శంకర్, ఉపాధ్యక్షుడు వేముల రాజన్న, మద్దెల వెంకన్న, దూడ లక్ష్మి, మండల కుమారస్వామి, ఎల్లయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న సత్యనారాయణ

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పథకాలను ఎగవేత కోసం కుల గణన పేరుతో మోసం చేయాలని ప్రభుత్వం చూస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. మండంలోని రాజపల్లిలో మండల కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న బీసీ కుల గణన సర్వేపై ప్రజల్లో భయాందోళన నెలకొందని, బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈసర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగ్గొట్టే ఉద్దేశ్యం కనబడుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కట్ల సుదర్శన్‌రెడ్డి, మోటూరి రవి, కడారి కుమారస్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై విషం కక్కుతున్న బీఆర్‌ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

నెక్కొండ : రాష్ట్రంలో బీసీ కులగణన అంటేనే బీఆర్‌ఎస్ నేతలో వణుకు పుడుతోందని, కుల గణనను అడ్డుకునే కుట్రలో భాగంగా ఆ పార్టీ విషయం కక్కుతోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా పెంచేందుకు బీసీ కుల గణన దోహదపడుతున్నారు. పదేళ్ల కాలంలో బీసీలను విస్మరించిన బీఆర్‌ఎస్ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోందని, ఆ పార్టీ బీసీ గణనకు అనుకూలమా..? ప్రతికూలమా..? చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, నాయకులు కేవీ. సుబ్బారెడ్డి, మహిపాల్ రెడ్డి, సోమయ్య, రమేశ్, భానుప్రకాశ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనర్సయ్య

ఖానాపురం: రాష్ట్రంలోని రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎం.వెంకటనర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 70 శాతం పత్తి పంటలు నష్టపోయాయని, ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో సర్వేలు చేయించి నష్టపరిహారాన్ని అందించాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్, నాగార్జున్‌రెడ్డి, అశోక్, బాలునాయక్, వెంకన్న, అజహర్, సుమన్, బాలు, సంపత్, నాగేశ్వర్‌రావు, మస్తాన్, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండ ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్



రాయపర్తి: మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన కందుకూరి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి చేయూతనందించారు. ఈ విషయాన్ని ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్‌నాయక్ రాథోడ్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి బియ్యం, నూనెను అందించారు. ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్‌రెడ్డి, యాదవరెడ్డి, కోల సంపత్, ఎండీ యూసుఫ్, విజయసోములు, సుమలత, ఉపేంద్ర, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పెరిగిపోతున్న దోపిడీ



సంతాప సభలో మాట్లాడుతున్న రమేశ్

నర్సంపేట: దేశంలో రోజు రోజుకు దోపిడీ పెరిగిపోయి సామాన్య ప్రజలు అవస్థలకు గురవుతున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె.బాష్మియా అన్నారు. పట్టణంలోని మాధన్నపేట రోడ్డు సీపీఐ కాలనీ వాసి, సీపీఐ మండల సమితి సభ్యుడు మెంద్రతి రవి సంతాప సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వీటన్నింటికి సరైన మార్గం కమ్యూనిజం అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అక్కపెల్లి రమేష్, బుస రవీందర్, రమేష్, జిల్లా సమితి సభ్యులు యాకయ్య, చెన్న కేశవులు, రవి, కృష్ణ, కవిత, గోవర్ధన్, యాకుబ్, సాంబయ్య, రవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జ్ఞానసమాజం కోసం జ్ఞానవేదిక



ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ పసునూరి దయాకర్

వర్ధన్నపేట: మహనీయుల ఆశయ సాధనే జ్ఞానవేదిక లక్ష్యంగా పని చేస్తుందని వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. యూత్ ఫర్ డెమోక్రటిక్ సొసైటీ ఆధ్వర్యంలో వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విద్యా, ఆర్థిక రాజకీయ విజ్ఞాన కేంద్రాన్ని ఆదివారం దయాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానాన్ని వ్యాపింపచేసే విధంగా జ్ఞాన సమాజం నిర్మాణం కోసం జ్ఞాన వేదిక పని చేస్తుందన్నారు. మహనీయుల ఆశయ సాధనలో భారత రాజ్యాంగం పట్ల అవగాహనతో పాటు గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తారన్నారు. విజ్ఞాన కేంద్రాన్ని నిర్వహించిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్‌ను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బిద్రు మహేందర్, ఇల్లందుల సుదర్శన్, మిద్దెపాక రవీందర్, జన్ను నర్సయ్య, శ్రీనివాస్, వల్లందాసు కుమార్, వెంకన్న, కంజర్ల మహేష్, గోలి సుధాకర్, రాజు, ఎల్లయ్య, బాబు, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



సంగెం : స్వరూప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

సంగెం: కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పరామర్శించారు. రమేశ్ తల్లి స్వరూప అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. ఎమ్మెల్యే ఆదివారం ఉదయం స్వరూప పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వర్ధన్నపేట: మండలంలోని రాంధన్‌తండాకు చెందిన బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు గుగులోతు భాస్కర్ తండ్రి బొంద్యాలు(80) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి బొంద్యాలు మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

రాయపర్తి: షాపింగ్‌మాల్‌ను ప్రారంభిస్తున్న క్రమంలో గాయపడిన కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిని మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాగోగులు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో ఇల్లంద మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, ఉన్నారు.

స్నేహితుడికి చేయూత

రాయపర్తి: మండలంలోని మైలారంలో బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న చిన్ననాటి స్నేహితుడు మామిడాల ప్రశాంత్‌ను తనతో చదివిన మిత్రులు ఆదివారం పరామర్శించి ఆర్థిక చేయూతనందించారు. స్నేహితులు ఉన్నారు.

ఖానాపురం: మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన వెంకటనర్సు(42) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని కొత్తూరు యాదవ సంఘం పరామర్శించింది. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో యాదవ సంఘం బాధ్యులు భూస కుమారస్వామి, చంద్రయ్య, రాజు, ఐలయ్య, వీరస్వామి, మొగిళి ఉన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



చెన్నారావుపేట: మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామానికి చెందిన పానుగంటి సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం ఆదివారం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లిలో ఇటీవల మృతిచెందిన వల్లెపు వెంకటమ్మ కుటుంబ సభ్యులను వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యంను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మడిపెద్ది నాగార్జున్, వైస్ చైర్మన్ బండి రాజు, సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దుగ్గొండి: సమ్మేళనంలో పాల్గొన్న నాచినపల్లి హైస్కూల్ విద్యార్థులు



ఖానాపురం : వేదికపై పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

దుగ్గొండి : వారంతా చాలా ఏళ్ల క్రితం కలిసి చదువుకున్నారు. 10 ఏళ్ల పాటు ఒకే తరగతి గదిలో కలిసి కూర్చున్నారు. 30 వసంతాల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993–94 టెన్త్ పూర్తి చేసిన వారంతా కలిసి ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చదువుకున్న పాఠశాల కోసం కొన్ని నిధులు అందించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, ప్రభాకర్, భాస్కర్, రవి, మహేందర్, బాలునాయక్, రమేష్, గణేష్, ప్రజాత, సుజాత, సునిత, రమ, నర్సింహరాములు, రాజు, అయిలయ్య పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకొని ఆనందంగా గడిపారు. మండల కేంద్రంలోని నేతాజీ గురుకుల విద్యాలయంలో 2002–03లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గడుపుతూ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయుడు, రామ్మోహన్‌రావు, లక్ష్మణరావు, మోషయ్య, వెంకటాచార్య, విజయలక్ష్మి, పాల్గొన్నారు.



గీసుకొండ : కొమ్మాలలో..

గీసుకొండ: మండలంలోని కొమ్మాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2011–12 విద్యా సంవత్సరం టెన్త్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. పూర్వ విద్యార్థులు అప్పటి తమ గురువులను సన్మానించారు. వారితో తమ అనుబంధాన్ని నెమరువేసుకుని, తమ జీవిత అనుభవాలను ఒకరినొకరు గుర్తు చేసుకున్నారు. పీజీ హెచ్‌ఎం దొమ్మాటి భిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అప్పటి గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాధికార సాధనకు పోరాడాలి



చెన్నారావుపేట : దళితులు ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కడారి కుమార్, కో కన్వీనర్ సాధు నర్సింగరావు, ఉసిద్ద దయాకర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆగస్టు 1న సుప్రీంకోర్టు పలు రాష్ట్రాల ఎస్సీలను వర్గీకరించుకోవచ్చని ఇచ్చిన జడ్జిమెంట్ రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దళితుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ మాల మాదిగలను విడగొట్టడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అనంతర సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడగండ్ల యాకయ్య, కో కన్వీనర్‌గా బొల్లెపల్లి మల్లస్వామి, పోతు రాజు నర్సయ్య, శీలం శంకర్, సాధు రాజులను ఎన్నుకున్నారు.